ప్రజాపక్షం
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతి అక్షరం ప్రజల కోసం

నవచేతన పబ్లిషింగ్ హ
12-1-493/విఎ, గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ(నాగోల్), హైదరాబాద్. ఫోన్: 040-29



# ఏంజెల్ ఫండింగ్ స్టార్టప్‌లకు ఫ్లాట్‌ఫారమ్ వశిష్ట ఏంజెల్స్

ప్రజాపక్షం /హైదరాబాద్ : సీనియర్ ఫైనాన్స్ నిపుణులు, ప్రాక్టీసింగ్ వాల్యూయర్లు, సిఎలు, సిఎస్లు, మేనేజ్మెంట్ అడ్వైజర్లచే ప్రమోట్ చేయబడిన వశిష్ట ఏంజెల్స్ ఫౌండేషన్‌కు చెందిన 'వశిష్ట ఏంజెల్స్' 2023 ఏప్రిల్లో సెక్షన్8 కింద (లాభాపేక్ష లేని) ఒక చట్టపరమైన కంపెనీగా ఏర్పాటు చేశారు. నూతన, ఇప్పటికే ఉన్న స్టార్టప్‌లు, కంపెనీలు ఈ ప్రాంతంలో ఉన్న ఏంజెల్, వ్యూహాత్మక పెట్టుబడిదారులను గుర్తించడానికి, కనెక్ట్ చేయడానికి, సహకరించడానికి వశిష్ట ఏంజెల్స్ వాటికి సహాయం చేస్తుందని సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వసంత్ కుమార్ ప్రకటించారు. సీనియర్ ఫైనాన్స్ నిపుణులు, ప్రాక్టీసింగ్ వాల్యూయర్లు, ఛార్టెడ్ అకౌంటెంట్లు, కంపెనీ సెక్రటరీలు, మేనేజ్మెంట్ అడ్వైజర్లు వశిష్ట ఏంజెల్స్ ను ప్రమోట్ చేస్తున్నారన్నారు. వశిష్ట ఏంజెల్స్ ప్రమోటర్లు భారతదేశం, విదేశాలలో స్టార్టప్ ఎకో సిస్టమ్, వాల్యూ చైన్, ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ అడ్వైజరీ సేవలలో గొప్ప అనుభవం, అవగాహన కలిగివున్నారన్నారు. తమ ప్లాట్‌ఫామ్ ద్వారా ఇప్పటికే 200కు పైగా స్టార్టప్ కంపెనీల నెట్‌వర్క్‌ను, దాదాపు 10 మంది ఏంజెల్ ఇన్వెస్టర్ల నెట్వర్క్‌ను నిర్మించామని సంస్థ మెంటర్, కోఫౌండర్ శివ పెద్దిభొట్ల తెలిపారు.